## పార్టీ సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్‌కు చీఫ్ విప్, ఎంపీ ఆశీర్వాదం

కాజీపేట, అక్టోబర్ 20: బీఆర్ఎస్‌వీ 47వ డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ గబ్బెట కరుణ్ (సిద్దు)ను పుట్టినరోజు సందర్భంగా కాజీపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ఆశీర్వదించారు. భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, శిరుమల్ల దశరథం, గబ్బెట శ్రీనివాస్, ఎండి అఫ్జల్, హుస్సేన్, సుంచు అశోక్, బొల్లెకుమార్, దువ్వ కనుకరాజు, రాబర్ట్ సెల్వమణి, నితీష్, సయ్యద్ సర్వర్, పురుషోత్తం, మహేంద్ర పాల్గొన్నారు.


గబ్బెట కరుణ్‌కు స్వీట్లు తినిపిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పిలుపునిచ్చారు. చీఫ్ విప్, దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశాలమేరకు 8వ బీఆర్ఎస్వీ నూతన అధ్యక్షుడిగా నలుబోలు కార్తీక్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి మాట్లాడుతూ వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డివిజన్ ఇన్‌చార్జ్ ఉడతల సారంగపాణి, 8వ డివిజన్ ఇన్‌చార్జ్, కాంటెస్ట్ కార్పొరేటర్ నలుబోలు సతీష్, బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి బైరపాక ప్రశాంత్, రాకేశ్ యాదవ్, కల్యాణ్, కూచన సునీల్ పాల్గొన్నారు.


8వ డివిజన్ బీఆర్ఎస్వీ నూతన అధ్యక్షుడిగా నలుబోలు కార్తీక్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20: హనుమకొండ పద్మాక్షి సిద్దేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఈనెల 22న ఆదివారం సద్దుల బతుకమ్మ, 23న సోమవారం జరిగే రావణాసురవధ కార్యక్రమాన్ని గతంలో మాదిరిగా ఏర్పాట్లు చేయాలని విజయదశమి ఉత్సవ సమితి హనుమకొండ వ్యవస్థాపక అధ్యక్షుడు రావుల సుదర్శన్ కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు గతంలో మాదిరిగా ఏర్పాట్లు చేయాల్సి ఉండగా, ఈసారి ఎలక్షన్ కోడ్ పేరుతో అనాదిగా ఈ ప్రాంతంలో జరుగుతున్న ఉత్సవాలపై, ఏర్పాట్లపై ఆంక్షలు విధించడం సరికాదన్నారు. విద్యుత్ అలంకరణ, సౌండ్ సిస్టమ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, ఆభరణాలు, చిన్న పిల్లలతో వచ్చే ఆడపడుచులకు వృద్ధులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నదన్నారు. ఈ ఉత్సవాలపై ఆంక్షలను ఎత్తివేసి ఉన్నతాధికారులు వెంటనే స్పందిం ప్రజలకు అసౌకర్యం కల్గుండా చూడాలని విజ్ఞప్తి చేసింది. ఈ ఉత్సవాల్లో చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ కార్పొరేటర్లు పాల్గొంటారని తెలిపారు. ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చీకటి ప్రకాశ్, సాంబరాజ్‌రాజ్‌కుమార్, కనుకుంట్ల రవికుమార్, పులి రజినీకాంత్, పులగందం రాజారాం, మరిపెల్లి రవికుమార్, నాగపూరి పరమేశ్వర్, రఘు, సంపతి పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విజయదశమి ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సుదర్శన్, ఉత్సవ సభ్యులు


వేయిస్తంభాల దేవాలయంలో పుస్తకరూపిణి సరస్వతీదేవి అలంకారంలో ఉన్న రుద్రేశ్వరీదేవికి పూజలు చేస్తున్న భక్తులు


హసన్‌పర్తి: భోజనం చేస్తున్న ఎమ్మెల్యే అరూరి


అమ్మవారికి మొక్కుతున్న ఎమ్మెల్యే సతీశ్

# సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 20: చారిత్రక వేయి స్తంభాల ఆలయంలో రుద్రేశ్వరీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి, సరస్వతి సహస్త్రనామాలతో లక్షతులసీ అర్చన నిర్వర్తించి మహాలక్ష్మి ప్రీతికరమైన తులసీ దళాలతో సహస్త్రనామార్చన నిర్వర్తించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సరస్వతిదేవి అలంకారానికి నిత్య చండీ హోమానికి ఉభయదాతలుగా మాడిశెట్టి సాంబయ్య స్వరూప దంపతులు వ్యవహరించారు. లోక కల్యాణార్థం సకలమానవాలి, పశుపక్షాదులు వృక్షసంపద క్షేమం కోసం ప్రకృతి సహజమైన ఫలపుష్పాలతో దుర్గా సప్తశతి గణపతి నవగ్రహ మహాచండీయాగం నిర్వహించారు. సాయంత్రం మామిడాల రమేశ్ సౌజన్యంతో పిండి సుభాషిణి శిష్యబృందంతో కూచిపూడి నృత్యాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కే వెంకటయ్య ఉత్సవాలను పర్యవేక్షించారు. భవానీమాత సేవా సమితి మహిళలు లక్ష్మీదేవి, శ్రీదేవి, పల్లం రమేశ్ దంపతులు, కోన శ్రీఖర్ కల్పన దంపతులు సేవలందించారు.

### కాత్యాయని అలంకరణలో..

హనుమకొండ : హనుమకొండ పద్మాక్షి కాలనీలోని హనుమద్గిరి పద్మాక్షి దేవీ శరన్నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఆరో రోజు శుక్రవారం పద్మాక్షి అమ్మవారు కాత్యాయని (మూలా నక్షత్రం సరస్వతి) అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ వంశపారంపర అర్చకుడు నాగిళ్ల శంకర్‌శర్మ, దేవాలయ వేద పండితుడు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని తెలిపారు. కాగా శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.

### సరస్వతీ దేవీ అలంకరణలో..

వరంగల్: నగరంలోని ఎంజీఎం సెంటర్‌లో ఉన్న రాజరాజేశ్వరి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆరో రోజు శుక్రవారం సరస్వతీ దేవీ అలంకరణలో రాజరాజేశ్వరీ దేవీ భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

### దర్శించుకున్న 'అరూరి'

హసన్‌పర్తి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో గ్రేటర్ 66వ డివిజన్‌లోని పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శివాజీ నగర్, గాంధీనగర్, నెహ్రూనగర్ దుర్గమ్మ, ఎల్లాపూర్‌లోని దుర్గామాత అమ్మవారిని సందర్శించి పూజలు చేశారు. అన్నదానంలో భోజనం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పూజలు

భీమదేవరపల్లి: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ముల్కనూర్‌లో మంటపాల్లో దుర్గాదేవీలను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్, తనయుడు ఇంద్రనీల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జడ్పీటీసీ వంగ రవి, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, ఆప్పని పద్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, శనిగరం సదానందం, నవాబ్‌పాషా, ఎల్తూరి ప్రభాకర్, దార్న శ్రీనివాస్ పాల్గొన్నారు.


హనుమకొండ సిటీ: బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు, టీఎన్జీవోస్ నాయకులు


బతుకమ్మలతో మహిళలతో కలిసి వస్తున్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు

# కార్యాలయాల్లో బతుకమ్మ సంబురాలు

నమస్తే, నెట్‌వర్క్ : తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజైన శుక్రవారం పలుచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ పాల్గొని మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు. హనుమకొండ బస్‌స్టేషన్‌లో బతుకమ్మ వేడుకల్లో వరంగల్ రీజినల్ మేనేజర్ జే శ్రీలత ఆధ్వర్యంలో ఆర్టీసీ మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ హితేష్ బోర్కర్ సమక్షంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డీఈవో కార్యాలయంలో హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పుల్లూరి వేణు, కత్తి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి చలపతి


హనుమకొండ: కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు


నిట్‌లో సరస్వతి పూజలో నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

రావు, ఫక్రుద్దీన్, టీఎన్జీవోస్ విద్యాశాఖ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కలకొట్ల భరత్, కార్యదర్శి జంగం రాజేశ్వర్, ఎండీ అలీం, ఆర్.జయధీర్, బండి శ్రీనివాస్, ఎండీ జాకీర్, ఎస్.రాజేందర్, జీ శారద, బీపీ శైలజ, ఈ. శ్రీవాణి, వీ పద్మ, బీ భవాని పాల్గొన్నారు. హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో పలు డిపార్ట్‌ంట్స్ మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వీప్ ఆధ్వర్యంలో ఆటల, పోటీలు నిర్వహించి విజేతైన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ఆకవరపు శ్రీనివాస కుమార్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవో జిల్లా అధ్యక్షుడు అన్నమనేని జగన్ మోహన్‌రావు మాట్లాడారు. జిల్లా అధికారులు మధురిమ, నీరజ, ఉద్యోగ సంఘాల నాయకులు బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, దాస్య నాయక్, శ్యాంసుందర్, రామునాయక్, కత్తి రమేశ్, లక్ష్మీప్రసాద్, మోయిస్, మహిళా ఉద్యోగులు జయంతి, శ్రీలత, పావని, ఇందిరా, యమునా, రజిత, రాజమణి, స్వాతి, కల్యాణి, శిరీష, చీరాల మాధవి, సుష్మ, కల్పన, మంజుల, గాయత్రి, శ్రీవాణి, సరస్వతి, మనోహర పాల్గొన్నారు.